


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నిరుద్యోగులకు భరోసా

**నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం**

**ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం: డిప్యూటీ సీఎం భట్టి**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి వర్తింపు**

**కొత్త పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం.. రూ.6000 కోట్ల కేటాయింపు**

**15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు.. జూన్ 2న మంజూరు పత్రాల అందజేత**


హైదరాబాద్, మార్చి 11 : నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మంది యువతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు. అందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం పథకాన్ని

(మిగతా 2వ పేజీలో)



**గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించింది. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయి.**

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



## ఆర్ఆర్ఆర్‌పై గడ్కరీ హామీ ఇచ్చారు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**అన్ని అనుమతులు 2 నెలల్లో ఇస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి**

**అన్ని క్లియరెన్స్ లు వచ్చాక మోదీ దృష్టికి తీసుకువెళతానని చెప్పారని వెల్లడి**

**హైదరాబాద్-మచిలీపట్నం రహదారి కోసం 2 ప్యాకేజీలుగా టెండర్లు పిలుస్తున్నట్లు వెల్లడి**

రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గడ్కరీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి–భువనగిరి–చౌటుప్పల్ వరకు

(మిగతా 2వ పేజీలో)

## ఇచ్చిన గడువిక చాలు.. సర్కారును చీల్చి చెండాడుదాం

**ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి**

**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరు**

**రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై రణభేరి మోగిద్దాం**

**బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతిద్దాం**

**ఉద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో గళమెత్తాలి**

**బీఆర్ఎస్‌పై తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలి**

**పార్టీ ప్రజాప్రతినిధులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం**



హైదరాబాద్, మార్చి 11 : 'ఏడాదిలోనే తెలంగాణ అల్లకల్లోలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిర్దయగా ఏడిపిస్తున్నది. బట్టల దుకాణం నుంచి బంగారం షాపు దాకా బాధపడని మనిషి లేడు. వాళ్లకు 15 నెలల సమయం ఇచ్చినం. ఆ గడువు చాలు. ఇక చీల్చిచెండాడండి' అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై

(మిగతా 2వ పేజీలో)



## సొరంగంలోకి రోబోలు

**నేటినుంచి సహాయక చర్యల్లో మరమనుషులు**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్న అన్వి సంస్థ**

**సొరంగంలో మరో మృతదేహం ఆనవాలు**

నాగర్‌కర్నూల్ : ఎస్ఎల్‌బిసిలో సొరంగం కూలిన ఘటనలో సహాయక చర్యలు చేపట్టడానికి రోబోల వినియోగం మొదలైంది. మంగళవారం ప్రయోగాత్మకంగా సొరంగంలో మాస్టర్ రోబోను అమర్చారు. దీంతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థ, కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా కంట్రోల్ రూమ్‌ను సైతం ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అన్వి లీడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థకు చెందిన ప్రతినిధుల రూపంలో సహాయక చర్యలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. జీరో పాయింట్ మర మనుషులు వెళ్లి సహాయక చర్యలో పాల్గొనే పరిస్థితులు లేవు. మరో ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దన్న కారణంతో ప్రభుత్వం రోబోల వినియోగానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 16 రోజులకు ఒక మృతదేహం లభించగా మరో ఏడుగురి కోసం అన్వేషణ తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. సహాయక చర్యలకు ఉబికి వస్తున్న నీటి ఊట టిబిఎం వెనుకభాగంలోని ఇనుప పైపుల రేకులు అడ్డంకిగా మారాయి. ఈ తరుణంలో అన్ని అవాంతరాలను ఛేదించుకుంటూ రోబోలు రెస్క్యూ ఆపరేషన్ ఎలా నిర్వహిస్తుందన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో మంగళవారం మరో మృ తదేహం ఆనవాళ్లను

(మిగతా 2వ పేజీలో)

## నేటి నుంచే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు షురూ..


**ఉదయం 11 గంటలకు**

**ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్**



హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు పాత అసెంబ్లీ భవనంలో అసెంబ్లీ, మండలి భేటీతో ఈ సమావేశాలు మొదలవుతాయి. తొలిరోజు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సభ వాయిదాపడనుంది. ఆ తర్వాత శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) భేటీ నిర్వహిస్తారు. బడ్జెట్ సమావేశాలను ఎప్పటివరకు నిర్వహించాలి, ఏయే అంశాలను చేపట్టాలన్న దానిపై అందులో నిర్ణయం తీసుకుంటారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ

(మిగతా 2వ పేజీలో)



## గ్రూప్ -2 ఫలితాలు విడుదల

**గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ**

**600 మార్కులకు 447.088 మార్కులతో**

**తొలి ర్యాంకు సాధించిన వెంకట హర్షవర్ధన్**

**టాప్ 31 ర్యాంకులలో అందరూ అబ్బాయిలే**


**లక్కిరెడ్డి వినిషారెడ్డికు 32వ ర్యాంకు**

హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రూప్ -2 ఫలితాలు విడుదల అయ్యాయి. 783 గ్రూప్ -2 పోస్టుల భర్తీకి గత సంవత్సరం డిసెంబరు 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ జాబితా, ఫైనల్ 'కీ'ని టిజిపిఎస్‌సి సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం మంగళవారం విడుదల చేశారు. అభ్యర్థుల మార్కులతో కూడిన జనరల్ ర్యాంకుల జాబితాను టిజిపిఎస్‌సి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరించారు. కమిసన్ వెబ్‌సైట్‌లో గ్రూప్ 2 ఒఎంఆర్ షీట్లు ఉంచింది. 783 గ్రూప్ 2 ఉద్యోగాలకు భర్తీకి 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 50 శాతానికి పైగా గైర్హాజరయ్యారు. నాలుగు పేపర్లకు 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో 13,315 మందిని ఇన్‌వ్యాలిడేటెడ్‌గా ప్రకటించి, తాజాగా 2,36,649 మంది అభ్యర్థులతో జనరల్ ర్యాంకింగ్ జాబితా(జిఆర్ఎల్)ను టిజిపిఎస్‌సి విడుదల చేసింది. జిఆర్ఎల్ ఆధారంగా తగిన సంఖ్యలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపిక చేస్తారు. వారికి వ్యక్తిగతంగా, టిజిపిఎస్‌సి వెబ్‌సైట్ ద్వారా సమాచారం అందిస్తారు. అందువల్ల అభ్యర్థులు నోటిఫికేషన్ ఇచ్చిన సమయంలో

(మిగతా 2వ పేజీలో)

# మొద్దునిద్ర డిండి రెవెన్యూ అధికారులు

## ధనకుంట ప్రభుత్వ భూముల్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి




- రెవెన్యూ కార్యాలయంలో ధనకుంట రికార్డులు మాయం?!
- ప్రభుత్వ భూమిని కాపాడేందుకు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి
- ధన కుంట భూముల్ని కాపాడేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలి
- హద్దురాలు లేకపోవడంతో కబ్జాలకు ఆస్కారం అంటున్న స్థానికులు



**డిండి (గుండ్లపల్లి) మార్చి 11 వార్త మిర్రర్**

డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలోనీ రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వే నంబర్ 14 లోని 25.19 ఎకరాల శిఖం (కుంట) లో ఉండే ధన కుంట భూమిని కొందరు దళారులు అధికారుల అండదండలతో కబ్జా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ డివిజన్ స్థాయి, మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులతో పాటు ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా ధనకుంటలో కబ్జా అయినా ప్రభుత్వ భూమి గురించి ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి ఎందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల కబ్జా చేస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు ఎందుకు విఫలమవుతున్నారో అర్థం కావడం లేదని స్థానికులు మండిపడుతున్నారు . ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాల నిమిత్తం ప్రభుత్వం వినియోగించుకోవాలి కానీ, డిండిలో దానికి భిన్నంగా గడిచిన కొన్ని రోజులలో ధనకుంట భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో అందుబాటులో లేని రికార్డులను సాకుగా చూపిస్తూ, అధికారులు అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూముల వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కార్ భూములకు హద్దురాళ్లు లేకపోవడం ప్రభుత్వ భూములను గుట్టు చప్పుడు కాకుండా భూ కబ్జాదారులు ఆక్రమించడంలో ఒక అడుగు ముందు ఉంటున్నప్పటికీ ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**మొద్దు నిద్ర రెవెన్యూ అధికారులు::::::**

డిండి మండల కేంద్రంలోని ధనకుంట సర్వే నెంబర్ 14 లో 25.19 ఎకరాల భూమి ప్రభుత్వ భూమి, ఈ భూములపై ప్రభుత్వానికి తప్ప ఎవరికీ ఎటువంటి హక్కు లేదన్న విషయం జగమెరిగిన సత్యమే. అయినా మండల రెవెన్యూ అధికారుల అండదండలతో కొంతమంది భూకబ్జాదారులు గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ భూములను అక్రమిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు ఉలుకు పలుకు లేకుండా మొద్దు నిద్ర పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమి అన్యకాంతరమవుతున్న క్షేత్రస్థాయిలో పరిరక్షించాల్సిన జిల్లా స్థాయి డివిజన స్థాయి అధికారులు ధనకుంట వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

### హద్దు రాళ్లు లేకపోవడంతో అక్రమార్కుల ఇష్టారాజ్యం



భూ రికార్డులను నమ్ముకున్న రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయడం లేదు. దీంతో భూ కబ్జాదారులు పరిస్థితి మూడు నుంచి ఆరు ఎకరాలు అన్నట్లు సాగుతోంది. ఎవరికి కావలసినంత వారు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ విస్తీర్ణం పెంచుకుంటూ పోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములకు రెవిన్యూ అధికారులు హద్దు రాళ్లను ఏర్పాటు చేయకపోవడమేనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడో ఏర్పాటు చేసిన హద్దురాలు నేడు కనుమరుగయ్యాయని, భూముల విలువలు పెరగడంతో ప్రభుత్వ భూమిలోకి కబ్జాదారులు చొరబడి, హద్దురాళ్లను తొలగిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి . ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూములను సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సర్కారు భూములు అన్యాక్రాంతం కాకుండా కంచె ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వ భూములు కనుమరుగవుతాయని, గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను తీసివేయడంతో భూ అక్రమాలు పెరిగాయని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు...


# సంస్థాన్ నారాయణపురం గ్రామంలో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టిన వ్యాపారవేత్త!

**పేద, మధ్యతరగతి కుటుంబంలో విద్యావంతులుగా ఎదిగితే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని నమ్మిన వ్యక్తి.!**

**నూతన వ్యాపారాలను సృష్టించి ఎంతో మందికి ఉపాధి కల్పించిన వ్యాపారవేత్త. గోల్లూరి బుగ్గ రాములు !!**

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి**

**ప్రముఖ వ్యాపారవేత్త, కీ!శే! గోల్లూరి బుగ్గ రాములపై వార్త మిర్రర్ స్పెషల్ స్టోరీ**



1975 ప్రాంతంలో పట్టణాలకే పరిమితమైన గోలి సోడా ను నారాయణపురం మండల కేంద్రానికి తీసుకువచ్చి, 25 పైసలకు సోడా అందించి, యువతకు ఉపాధి కల్పించిన వ్యక్తి గొల్లూరి బుగ్గరాములు. తర్వాత క్రమంలో ఎండాకాలంలో గ్రామానికి పెప్సీ కూల్ డ్రింక్స్ ను నిమ్మకాయ సోడాలను తీసుకొచ్చి, రెండు రూపాయలకు, మండల ప్రజల గొంతు తడిపి దాహం తీర్చిన వ్యక్తి గోల్లూరి బుగ్గరాములు

నాడు గ్రామంలో సౌడు మిద్దెలు ఉండే సమయంలో స్టీల్, సిమెంటుతో స్లాబ్ సిస్టం నేర్చుకుని మన ప్రాంతంలో సిమెంటుతో ఇండ్ల నిర్మాణం తీసుకువచ్చి, సగరులకు (ఉప్పరులకు) ఉపాధి కల్పించాలని లక్ష్యంతో గట్టుపల్, నారాయణపూర్ ప్రాంతంలో సిమెంటు పిల్లర్స్ తో స్లాబ్ లకు శ్రీకారం చుట్టిన వ్యక్తి గోల్లూరు బుగ్గ రాములు

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఒక అద్భుత నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి, నారాయణపూర్ గ్రామాన్ని నీటి సమస్య రాకుండా చూడాలని, నాడు గ్రామం కోసం ఒక (బావి) నిర్మించాలని, గ్రామ పెద్దల ఆలోచనతో, ఎంతోమంది ఇంజనీర్లు, హైదరాబాద్ మేస్త్రీలతో నిర్మించాలని భావించిన గ్రామ పెద్దల ఆలోచనకు ఎవరు సహకరించకపోవడంతో, నల్లాల భావి, రౌండ్ ఆకారంలో నిర్మించడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో " నల్లాల బావి నేను నిర్మిస్తానని ముందుకొచ్చి, గ్రామ సగరుల నీ, తన బంధువులని కలుపుకొని నల్లాలబావి ని నిర్మించిన వ్యక్తి గొల్లూరి బుగ్గరాములు

ఇల్లు నిర్మించాలంటే ఇంటి నిర్మాణంలో కీలకమైన వస్తువు అయినా ఇటుకల నీ ఈ ప్రాంతం మట్టి అనువైనదని భావించి, ఇటుక బట్టీలను ప్రారంభించి, పోట్టు బట్టీలను, బొగ్గుబట్టీలను మొదలుపెట్టి నారాయణపురం మండల లోని ప్రతి గ్రామానికి ఇటుకలను అందించి, తన ఊరికి పేరు తెచ్చిన వ్యక్తి, నేడు ఆ ఇటుకల వ్యాపారంలో గ్రామానికి ఒక బ్రాండ్ గా మారింది దానికి మూల పురుషుడు గోల్లూరి బుగ్గరాములు

గ్రామాలు అభివృద్ధి చెందుతున్న సమయంలో గ్రామంలో ప్రహరీ గోడకు, ఇంటి నిర్మాణానికి, మట్టితో గోడలు నిర్మిస్తున్న సమయంలో సిమెంట్ వ్యాపారాన్ని మొదలుపెట్టి, డెక్కన్ సిమెంట్, కాకతీయ సిమెంట్, రాసి సిమెంట్ డీలర్ గా సిమెంటు వ్యాపారం మొదలుపెట్టి, గ్రామంలో పండుగలకు ఇండ్ల గోడలకు డంగు సున్నం, దర్వాజలకు జజు పొట్లం కలిపి పండుగలు చేసుకునే సమయంలో గ్రామ ప్రజలకు, మాచర్ల కలర్ సున్నాన్ని తీసుకొచ్చి ఆ తర్వాత దర్వాజలకు ఏషియన్ పెయింట్, అందుబాటులోకి తెచ్చి, సంస్థాన్ గ్రామా వ్యాపారాన్ని వెలుగులోకి తెచ్చిన ఘనత గొల్లూరి బుగ్గ రాములు

ఫ్లోరిన్ అత్యధికంగా ఉన్న ప్రాంతం మన మునుగోడు నియోజకవర్గం. కాళ్లు చేతులు వంకర్లు పోవడం,యువకుల నడుములు వంగిపోవడం, ఫ్లోరోసిస్ తో ఈ ప్రాంతం వచ్చేతరం ఫ్లోరోసిస్ బారిన పడకుండా నారాయణపూర్ గ్రామ ప్రజలకు మంజీరా వాటర్ పేరుతో ట్యాంక్ నిర్మించి ,మంజీరా వాటర్ వ్యాపారం మొదలుపెట్టి, గ్రామ ప్రజలను ఫ్లోరోసిస్ బారిన పడకుండా చూసిన ఘనత గోల్లూరి బుగ్గ రాములు

గ్రామంలో నూతన ఇండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి ఇంటికి "గౌరీ శంకర్ వాస్తు"చదివి పిలిస్తే నిర్మాణం జరిగే ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా వాస్తు చూసి ఇండ్ల నిర్మాణానికి సహాయపడుతూ వాస్తు అడ్వైజర్ గా నిలిచిన గొప్ప వ్యక్తి గోల్లూరి బుగ్గరాములు

ఇంటి నిర్మాణంలో మరొక కీలక వ్యాపారం, బండల వ్యాపారం మాచర్ల నాపరాయి బండలు, తాండూరు తెల్లపాలిష్ బండలను గ్రామానికి, నారాయణపురం మండల గ్రామాలకు అందించిన వ్యక్తి గోల్లూరి బుగ్గరాములు

రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు ఎండిపోతున్న సమయంలో, ప్రతి ఇంటికి, నీటి నిల్వలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఇంటికి (సంపు) వాటర్ ట్యాంకులు, ఏర్పాటు చేసుకోవాలని, సిమెంటు రింగుల వ్యాపారం మొదలుపెట్టిన గొప్ప వ్యాపారి గోల్లూరి బుగ్గ రాములు

నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడుతూ ఎన్నో వ్యాపారాలని గ్రామ, మండల ప్రజలకు పరిచయం చేస్తూ.! తను చేసిన వ్యాపారాలు ఇప్పటికీ, ఎంతోమంది, కూల్ డ్రింక్స్, ఇటుక బట్టీలు, భవన నిర్మాణాలు, సెంట్రింగ్ పనులు నాపరాయి బండల వ్యాపారం, సిమెంటు రింగులు, వాస్తు చూస్తూ, సిమెంటు, సున్నం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వ్యాపారాల్లో ఎంతోమంది జీవనోపాధి సాగిస్తున్నారనేది నిజం..! ఆ మహా వ్యాపారవేత్త ఆలోచనలు ఆనాడు రావడం నేడు ఎంతో మందికి ఉపాధి పొందడం, ఆ మహనీయుడు గోల్లూరి బుగ్గ రాములు ఘనత అని చెప్పుకోవచ్చు,

గోల్లూరి బుగ్గ రాములు కుటుంబ విషయానికి వస్తే, నిరుపేద కుటుంబం, డబ్బు కంటే విద్య గొప్పదని భావించి, తన పిల్లలని విద్యావంతుల చేయాలనే లక్ష్యంతో, నా కొడుకుని డాక్టర్ ను చేస్తా అనే పట్టుదలతో తన చిన్న కుమారుడు గోల్లూరి రమేష్ సాగర్ ని డాక్టర్లు చేసి, తన పెద్ద కుమారుడు గోల్లూరి గణేష్ సాగర్ ని, వ్యాపారవేత్తగా, నిలబెట్టి, ఎన్నో వ్యాపారాలను పరిచయం చేస్తూ! తనకు పుట్టిన ఆడబిడ్డలకు, ఉన్నత చదువులు చదివించి, తన పెద్ద కూతురు పిల్లలకు ఆ ప్రాంతంలో చదువుకు దూరమవుతారని, చదువు కు సంస్థాన్ నారాయణపూర్ అనుకూలమని తన దగ్గరే ఉంచుకొని, 10. వ తరగతి వరకు చదివించిన,ఘనత గోల్లూరి బుగ్గ రాములు.

**ప్రముఖ వ్యాపారవేత్త, వాస్తు అడ్వైజర్, భవన నిర్మాణ కార్మికుడు, కీ!!శే!! గోల్లూరి బుగ్గ రాములు 20 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు**

# కాప్రా పాత్రికేయులకు 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 11:కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.అందులో భాగంగా మొదటి రోజు డిఏఈ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ లో 13 మందికి పాలసీలు అందజేశారు.విధినిర్వహణలో జరగరానిది ఏమైనా జరిగితే పాత్రికేయుల కుటుంబానికి ఈ పాలసీ కొండంత అండగా ఉంటుందని కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి.గుమ్మడి హరి ప్రసాదులు అన్నారు.జిల్లాలోని ఏ ప్రెస్ క్లబ్ సైతం ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని,కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన పటేల్ నరసింహ యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్ తోటి జర్నలిస్టు మిత్రుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ కేవలం 20 రోజుల్లోనే ఎన్నో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు.మహిళా జర్నలిస్టు మమత తండ్రి మరణిస్తే ఆ కుటుంబానికి 14 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ కుటుంబానికి కాప్రా ప్రెస్ క్లబ్ తరఫున నిధులు సేకరించి 32 వేల నూట పదహారు రూపాయలు వారి కుటుంబానికి అందజేశారని వారు తెలిపారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుచేసి 105 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారని,ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుతో ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పాటు డాక్టర్ల సూచనలు సలహాలు ఇంత మేలు చేస్తాయని వారు ప్రశంసించారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఏర్పాట నుంచి ఉన్న 79 మంది పాత్రికేయులకు పదిహేను లక్షల రూపాయల వ్యక్తిగత బీమా పాలసీ సౌకర్యాన్ని కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష



కార్యదర్శులు పటేల్ నరసింహ,దొమ్మాట కిరణ్ కుమార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రతినిధులు సభ్యులు బెలిదే అశోక్,ముత్యం ముఖేష్ గౌడ్,జి.శ్రీనివాసరావు,గంగి కృష్ణ,కీర్తి శ్రీనివాస్,కే.వెంకటేష్, జి. రామచంద్ర మూర్తి,జి.రోజా రాణి,డి.శ్రీనివాస్,వెంకటపురం రవి, ఆంజనేయులు, ఓ.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకొని చౌక ధరల దుకాణాలు

## 11 తేదీ వచ్చిన రేషన్ షాపులకు రాని బియ్యం

## బియ్యం కోసం షాపుల చుట్టూ లబ్ధిదారులు

మిర్యాలగూడ మార్చి 11:-( వార్త మిర్రర్) పేదలకు ప్రతి నెల అందించాల్సిన రేషన్ బియ్యం ఈనెల 11వ తేదీ గడిచిన ఎప్పటి వరకు అందలేదు. రేషన్ బియ్యం తినే పేదలు బియ్యం కోసం గత 11 రోజులుగా రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్న బియ్యం లేవంటూ సమాధానాలు వస్తున్నాయి.బియ్యం లేక చాలా ప్రాంతాలలో ఇప్పటివరకు రేషన్ దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతినెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలలో బియ్యం సరఫరా చేయాల్సినప్పటికీ ఇప్పుడు 11వ తేదీ దాటిన ఇప్పటివరకు దుకాణాలకు బియ్యం రాకపోవడంతో బియ్యం సరఫరా జరగటం లేదు. రేషన్ బియ్యం కోసం పేదలు ప్రతిరోజు దుకాణాల చుట్టూ తిరుగుతున్న బియ్యం అందడం లేదు. ప్రధానంగా జిల్లాలో రేషన్ బియ్యం నిల్వ చేసే గోదాములలో బియ్యం నిల్వలు లేకపోవడంతో రేషన్ దుకాణాలకు సరఫరా కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ బియ్యం కొరతకు అధికారులే కారణమని మరికొందరు ఆరోపిస్తున్నారు. స్థానికంగా గోదాములో ఉన్న బియ్యం ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాకు తరలించగా ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ దుకాణాలకు బియ్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు డీలర్లు ఆరోయిస్తున్నారు. బియ్యం ఎప్పుడు వస్తాయో తెలియక డీలర్లు, బియ్యం ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నరునల్గొండ జిల్లాలో 997 రేషన్ దుకాణాలకు 8 బియ్యం గోదాముల నుండి బియ్యం పంపిణీ జరుగుతుంది. మిర్యాలగూడ, నల్గొండ పెద్దవూర దేవరకొండ నకిరేకల్ నిడమనూరు చందూరు నాంపల్లి మండలాలలో పేదలకు పంపిణీ చేసే బియ్యం నిల్వ కేంద్రాలు (ఎమ్మెల్స్ పాయింట్) ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతినెల 6,750 మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు అందిస్తున్నారు.కానీ ఇప్పటివరకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం కూడా సరఫరా కాలేదు. ఇంకా సగానికి పైగా



దుకాణాలకు బియ్యం అందలేదు. మిర్యాలగూడ గోదాం పరిధిలో మిర్యాలగూడ వేములపల్లి, మాడుగుల పల్లి, దామరచర్ల, ఆడివిదేవులపల్లి, త్రిపురారం మండలాలు ఉన్నాయి వీటి పరిధిలో 200 రేషన్ దుకాణాలు ఉండగా ఇప్పటి వరకు 62 దుకాణాలకు బియ్యం సరఫరా చేశారు. తాజాగా మంగళవారం 1470 క్వింటాళ్ల మూడు లారీలు బియ్యం రాగ మిర్యాలగూడలో 8 మాడుగులపల్లి రెండు దుకాణాలకు బియ్యం అందించారు. ఇంకా 138 దుకాణాలకు బియ్యం అందాల్సి ఉంది. గడువుకు ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో బియ్యం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఇవ్వాలో తెలియక డీలర్లు ఆందోళన చెందుతున్నారు. బియ్యం పంపిణీ గడువును పెంచేతే తప్పా మరో అవకాశం లేదు. గడువు పెంచుతామని పౌరసరఫరా శాఖ అధికారులు చెబుతున్నారు.బియ్యం కొరత మాట వాస్తవమే.. నాగేశ్వరరావు. డిఎం సివిల్ సప్లయ్...ఈనెల రేషన్ షాపులలో బియ్యం కొరత మాట వాస్తవమే. ప్రభుత్వ ఆదేశానుసారం ఇతర జిల్లాల నుండి బియ్యం తెప్పించి దుకాణాలకు పంపిణీ చేస్తున్నాం. ఇప్పుడు వరకు 50% దుకాణాలకు బియ్యాన్ని అందించాం. మిగిలిన వాటి కూడా త్వరలోనే అందిస్తాం. బియ్యం కొరత విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం. వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం.



# ఎన్ ఎఫ్ సి లో సిఐఎస్ఎఫ్ ఘనంగా 56 వ రైజింగ్ డే

కాప్రా,వార్త మిర్రర్,మార్చి10:హైదరాబాద్‌లోని సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్‌సిలో 56 వ రైజింగ్ డే ను ఘనంగా నిర్వహించారు.సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) గొప్ప ప్రయాణాన్ని గుర్తించే ఈ కార్యక్రమాన్ని చీఫ్ అతిథి,ఎసిఐఎల్ సిఎమ్‌డి ప్రధాన అతిథి ఎస్‌హెచ్ అనురాగ్ కుమార్ అలంకరించారు.దేశం యొక్క ముఖ్యమైన మౌలిక సదుపాయాల భద్రత,భద్రతను నిర్ధారించడంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది అంకితమైన ప్రయత్నాలు, ఆదర్శప్రాయమైన పనిని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమం గ్రాండ్ పరేడ్‌తో ప్రారంభమైంది .క్రమశిక్షణ ఖచ్చితత్వం యొక్క నిజమైన ప్రదర్శన నిర్వహించారు.పరేడ్ కమాండర్, ఇన్స్పెక్టర్ ఎగ్జిక్యూటివ్ దీపక్ సనన్సే,కవాతును గొప్ప కమాండ్‌తో నడిపించారు. సిఐఎస్ఎఫ్ వృత్తి నైపుణ్యం,బలాన్ని హైలైట్ చేశారు.కవాతు తీరు ప్రతి ఒక్కరినీ విస్మయం కలిగించింది.ఇది శక్తి పరిపూర్ణ అంకితభావం నిబద్ధతను ప్రదర్శిస్తుంది.ఈ కార్యక్రమం ఒక చిరస్మరణీయ సందర్భం. జాతీయ ఆస్తులను భద్రపరచడంలో శాంతి క్రమాన్ని నిర్వహించడం లో హైదరాబాద్ సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ ఎఫ్ సి ఆత్మ,నిబద్ధత అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.56వ రైజింగ్ డే సిఐఎస్ఎఫ్ ఎన్ ఎఫ్ సి యూనిట్ లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పలువురు వక్తలు ప్రసంగించారు.

# నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నిక కాబోతున్న కేతావత్ శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడూరు వెంకటరెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేతావత్ శంకర్ నాయక్ ప్రకటించిన విషయం తెలిసిందే, హైదరాబాద్ లోని తన నివాసంలో కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరు వెంకటరెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా కేతావత్ శంకర్ నాయక్ పార్టీ బలోపేతంకై అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలను చేశారని తన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందని అన్నారు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, నాగార్జునసాగర్, సూర్యాపేట ప్రాంతాల్లో గిరిజన నాయకుడిగా ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి సేవ చేశాడని తెలిపారు శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా అధిష్టానం ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ నిధులను మునుగోడు నియోజకవర్గంలోని తండాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరు వెంకటరెడ్డి





# పుస్తక పఠనం ద్వారానే మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

## స్టూడెంట్ మిత్ర సంస్థ ప్రతినిధి రాము

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)భువనగిరి మండలం బొల్లెపల్లి, తుక్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వారి భవిష్యత్తు ప్రణాళిక కోసం (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులతో రూపొందించిన,"స్టూడెంట్ మిత్ర" (కెరియర్ గైడెన్స్ బుక్లెట్) పుస్తకాలను 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు,ఈ సందర్భంగా" స్టూడెంట్ మిత్ర" సంస్థ ప్రతినిధి రాము మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం అవుతుందని మీ జీవితాన్ని తీర్చిదిద్దేది పుస్తకమే అని అన్నారు. పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు జనగాం మహేష్, అక్క అశోక్ యాదవ్, మాకోలు భాను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 11(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా నని నూతనంగా ఎమ్మెల్సీ గా ఏంపికై న నెల్లికంటి సత్యం అన్నారు. హైదరాబాద్ లో ఎల్బి నగర్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ నివాసం లో నెల్లికంటి సత్యం కు ఐలయ్య యాదవ్ సంతోష దంపతులు, పలువురు నాయకులు స్వాగతం పలికి సన్మానం చేశారు. సిపిఐ నాయకులు కార్యకర్తలు. నియోజకవర్గం ప్రజాల ఆశీర్వాదం తోనే ఈ స్థాయికి రావడం జరిగిందని.వారి అకంక్షలకు అనుగుణంగా పనిచేస్తనన్నారు.పేద వర్గాల గొంతుకగా సత్యం ఉంటారని నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ రావడం పట్ల ఐలయ్య యాదవ్ ఆనందం హర్ష%శీ% వ్యక్తం చేశారు.నాయకులు కరెంటోతూ శ్రీరామ్,తిరుపారి వెంకన్న,కైలాష్, గోపి,జినుకాల లింగస్వామి, రాంసింగ్, అఖిలేష్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఫోటో.. తన నివాసం లో ఎమ్మెల్సీ సత్యం కు సన్మానం చేస్తున్న జక్కలి ఐలయ్య యాదవ్ సంతోష దంపతులు



# రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## భువనగిరి జోన్ డిసిపి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) సిపి క్యాంప్ ఆఫీస్ ఎల్ బి నగర్ లో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా నియమితులైన అక్షాంశ్ యాదవ్, ఐపిఎస్. కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ గారిని సిపి క్యాంప్ ఆఫీస్ ఎల్బీనగర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, నేరశాతం తగ్గింపుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కమిషనర్ డిసిపి కి సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.






# ఇటిక్యాల మోడల్ పాఠశాల లో ఉచిత కంటి వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఆర్.బి.ఎస్.కే మరియు జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో 17 మందికి వక్రీభవన సమస్య ఉందని నిర్ధారించారు. వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే డాక్టర్ కే రేవతి, డాక్టర్ నరేంద్ర, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఏఎన్ఎం జ్యోతి, భాగ్య లక్ష్మి, వనిత, రజిత, ఫార్మసిస్ట్ గౌతమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్

## -జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11

క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ అని ఏఎస్పీ భీమ్ రావ్ అన్నారు. జగిత్యాల పట్టణ కేంద్రంలోని జ్యోతి ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కౌన్సిల్ ఎన్నిక, మరియు జ్యోతి హై స్కూల్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థుల దీక్షా స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎస్పి భీమ్ రావ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు స్కౌట్స్ లో రాణించాలని, సమాజసేవకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందని, సమాజ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని అన్నారు. అనంతరం జగిత్యాల విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థులలో చిన్నప్పటినుంచి దేశభక్తి, దైవభక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ అలవడుతుందని అన్నారు. అదే విధంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కవాతు లో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కి ప్రశంస పత్రం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏ ఎస్ ఓ సి వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రెటరీ మధు సుధన్, జిల్లా కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు, జాయింట్ సెక్రెటరీ జమున రాణి, స్కౌట్స్ మాస్టర్స్ నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, గోపాల్ రెడ్డి, భూమారెడ్డి, వినోద్ గౌడ్, మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం మంగళవారం రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహన్చార్యులు, వేద పండితులు మరన్గంటి కళ్యాణ చార్యులు, వేదమంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం కుడుకలు కనుములు అందజేశారు. తర్వాత స్వామివారిని తులాభారం చేశారు.. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, సామల్ల వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, రఘునాథ చార్యులు, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో పెద్ద చెరువు నుండి రాయికల్ పట్టణ ఫిల్టర్ బెడ్ వరకు వీటిని తరలించే క్రమంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లో లీకేజ్ కారణంగా మరమ్మత్తుల కోసం చెరువుకు వెళ్లే మార్గంలో పెద్ద పెద్ద గుంతలు తీసి ప్రమాద సూచికలు లేకుండా లోతైన గుంతలు తీసి పెట్టారు కానీ సమీప కాలనీ ప్రజలు,చేపల వేటకు వెళ్లే గంగ పుత్రులు నిత్యం అవసరాల కోసం చెరువు వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక అధికారులు ఇట్టి విషయాన్ని గమనించి మరమ్మతులు చేసే పని వద్ద ప్రమాద సూచిక బోర్డులు పెట్టి ప్రజలకు అసౌకర్యం కలవకుండా చూడాలని కాలనీ ప్రజలు కోరుచున్నారు. ఇట్టి విషయమై కాలనీ సభ్యుడు గుర్రం స్వామి మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఇలాంటి మరమ్మతులు పని జరిగేటప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలరు అని అధికారులను విన్నవించుకుంటున్నాం.



## మున్సిపాలిటీ పరిధిలో

## ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.2.04కోట్ల ఆదాయం


మిర్యాలగూడ మార్చి 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో లే ఔట్ క్రమబద్ధికరణ పధకం (ఎల్ఆర్ఎస్)కింద ఇప్పటివరకు 250 స్థలాల డాకుమెంట్స్ చేశామని సుమారు రూ.2.04కోట్ల ఆదాయం వచ్చిందని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం 25 శాతం ఎల్ఆర్ఎస్ రాయితీపై తన ఛాంబర్ లో క్రమబద్ధికరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం సుమారు 14,320 దరఖాస్థులు రాగా వాటిలో 576 డాకుమెంట్స్ కు సరైన ఆధారాలు చూపక, 33 తిరస్కరణకు, 4,112 ప్రోహిబిటెడ్ ఏరియా కింద ఉన్నవి, 8143 స్పష్టంగా ఉన్నాయి ఉన్నాయన్నారు. అంతా స్పష్టంగా ఉన్న వారు వెంటనే ఈ నెల 31లోగా 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొని క్రమంబద్ధికరించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టీపిఎస్ అంజయ్య ఉన్నారు.



## లే ఔట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్

## చేయవద్దు మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్

మిర్యాలగూడ మార్చి 11:-( వార్త మిర్రర్ ) లే ఔట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయవద్దని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో జరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్, టౌన్ ప్లానర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఉందని రిజిస్ట్రేషన్ కు వచ్చే వారికి చెప్పాలని చెల్లింపులు జరిగేలా పని చూడాలని, అప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ అమలుకు పూర్తిగా సహకరిస్తామని సబ్ రిజిస్ట్రార్ బాలరాంయాదవ్ తెలిపారు. సమావేశంలో టీపిఎస్ అంజయ్య ఉన్నారు.



## రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం

## మారకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందిస్తున్న మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

కల్వకుర్తి కడ్తాల్ మార్చ్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలం రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాల వల్ల రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు,కడ్తాల్, యాచారం,మంచాల, ఆమనగల్లు,మహేశ్వరం, ఇబ్రహీంపట్నం లలోని రెవెన్యూ గ్రామాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కొరకు కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుందని ఆయన అన్నారు.ఆనాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలలోని నాలుగు మండలాలు అయినా ఆమనగల్లు,కడ్తాల్, మాడుగుల,తలకొండపల్లి రంగారెడ్డి జిల్లాలో కలవడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుతం ఆ నాలుగు మండలాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ , వినతి పత్రాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను మైసిగండిలో స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సమస్య పైన ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలని సూచించారు. ఒకవేళ తమ డిమాండ్ నెరవేరకపోతే ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి యాదయ్య తులసి రామ్ నాయక్ శ్వేతాబునాథ్ హరిచంద్ నాయక్ లోకేష్ నాయక్ భారతమ్మ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసిలు సువాలి పంతు సరితా పంతు ప్రియా రమేష్ సాయిలు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు బాబా రామచంద్రయ్య సిహెచ్ మహేష్ శ్రీకాంత్ జంగయ్య పాండు శ్రీను గోపాల్ జైపాల్ పాండు రవి వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్జీ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణం లో సోమవారం నాడు సాయంత్రం స్థానిక కిడ్జీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే దేశ భవిష్యత్తుకు శక్తిగా మారుతారని అన్నారు. విజయం పొందేందుకు కేవలం పాఠశాల చదువే కాదు, నైతిక విలువలు, క్రమశిక్షణ, కష్టపడి పని చేసే గుణం కూడా అవసరమని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వినూత్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే బాలు నాయక్ పురస్కారాలుఅందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ యంపీపిలు జాని యాదవ్, రేఖా శ్రీధర్ రెడ్డి, బిక్కు నాయక్, గోవింద్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, జీ స్కూల్ గ్రూప్ కింగ్ స్టన్ డిసౌజా, ప్రదీప్ రెడ్డి నాగభూషణ్ అనురాధ భాను సాహో స్కూలు డైరెక్టర్స్ నల్లగాసు విజయ్ గార్లపాటి శ్రీధర్ బాణాల ప్రవీణ్ ఏల శ్రీకాంత్ గోవిందు నాగరాజు ప్రిన్సిపల్ మల్లీశ్వరి అకాడమీ హెడ్ శిరీన్ విన్సీ యాంకర్లు విహాన్ రుచిత పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హస్తినాపురంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**- ఎరుకల మల్లేష్ గౌడ్**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 11 ... హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యా హక్కు చట్టం 2009 పగడ్బందీగా అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేసినట్లు హస్తినాపురం బీజేపీ అధ్యక్షుడు ఎరుకలి మల్లేష్ గౌడ్ తెలిపారు. డీ ఆర్వో హరిప్రియ, డీఈఓ సుసింద్రారావులను కలిసి . వినతి పత్రం అందజేశారు డివిజన్ పరిధిలోని మూసానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 తరగతి వరకు ఉన్న సబ్జెక్టులకు టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అటెండర్, స్పైవైజర్ ను కూడా నియమించాలని. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లీష్, హిందీ, తెలుగు సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్లను తక్షణమే నియమించాలని కోరినట్లు తెలిపారు. నందనవనం బస్తీలో సుమారు 12 వేల కుటుంబాలు అత్యంత పేదరికంతో జీవిస్తున్నారని వీరంతా ప్రక్కన ఉన్న వివిధ జిల్లాల నుండి బతుకు తెరువు కోసం ఇక్కడికి వచ్చి జీవనం సాగిస్తున్నారని వారి పిల్లలకు విద్యను అం దించేందుకు ప్రభుత్వం ప్రత్యేకచొరవ చూపాలని కోరినట్లు తెలిపారు. పేదరికంని తొలగించడానికి కుటుంబాల నుంచి వస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నతికి కృషి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 80 మంది పిల్లలు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో ఆధార్ కార్డు రావటం లేదని ఆధార్ కార్డు లేని పిల్లల్ని స్కూల్లో చేర్చుకోవడం లేదని తెలిపారు. వెంటనే ఆధార్ కార్డు లేకున్నా పాఠశాలల్లో చేర్చుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు.



హస్తినాపూర్ డివిజన్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా బీజేపీ కృషి చేస్తుందని మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిషన్ మోర్చా నాయకులు బొగ్గుల మాధవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గజ్జల రాజు గౌడ్, సీనియర్ నాయకులు గౌని వెంకటేష్ గౌడ్, బొమ్మిడి కిరణ్ రెడ్డి, బాలరాజు, అంజి, ప్రవీణ్ కుమార్, ఆర్కేచందు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాధికారి కి బాసర అభిషేకం లడ్డు ప్రసాదం అందజేత.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11 జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము నాయక్ కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు బాసర శ్రీ సరస్వతీ అమ్మవారి అభిషేకం లడ్డు ప్రసాదం అందజేశారు. మంగళవారం రోజు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం నరసింహ ద్వాదశి రోజున శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు అవతరించిన రోజు సందర్భంగా శ్రీ నరసింహ స్వామి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో ఆధ్యాత్మికతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత, ఆత్మ బలం లభిస్తుందని అన్నారు.



## టాస్క్-సి.ఓ.ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ


కల్వకుర్తి మార్చ్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకుల కొరకై ఈనెల 25 వ తారీఖు నాడు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహించబోతున్న మెగా జాబ్ మేళ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ 50 కి పైగా కంపెనీలతో,5000 పైగా ఉద్యోగాల అవకాశాల కల్పనకై నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళ ను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులందరూ కూడా సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలు పొంది,ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లోయువజన కాంగ్రెస్ నాయకులతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శ

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

కల్వకుర్తి మార్చ్11 వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు వెల్దండ గ్రామానికి చెందిన వ్యక్తి జంగిలి ఈదమయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు అన్ని విధాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు వారికి కుటుంబానికి ఆర్థిక సాయం రూ “5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్,మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి ప్రసాద్ వెల్దండ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్ సతీష్,బద్కం గణేష్, జంగిలి ప్రవీణ్. సుమన్,కె. వెంకటయ్య,రవికుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## నూకపల్లి డబుల్

## బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కాలనీవాసుల వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ జగిత్యాల అర్బన్ కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కో%శీ%టున్నారు. జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలని పక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని దీన్ని వేరే చోటికి తరలించాలని వారు ఎమ్మెల్సీని కోరారు. అలాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని దీంతో కాలనీవాసులం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వేసవి కాలం మరింత జటిలం కాకుండా అధికారులకు తగు ఆదేశాలివ్వాలని వారు జీవన్ రెడ్డిని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని జగిత్యాల అర్బన్ కాలనీవాసులు స్వామీ, కిషోర్, గంగాధర్, శివాజీ, జే.శైలజ,ఖలీల్, జగిత్యాల అర్బన్ కాలనీవాసులు, కమిటీ సభ్యులు తెలిపారు.




## కుటుంబ ఆరోగ్యం గురించి మహిళలే ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారు..... వక్తలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11 ....రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (లండన్) తార్నాక ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తో కలిసి నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్‌లో పోషకాహార ఆహార పోటీని నిర్వహించింది. అధ్యక్షురాలు: ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ పిసపాటి, ప్రధాన కార్యదర్శి సంధ్యా రాణి, మరియు కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. మహిళలు కుటుంబానికి వెన్నెముక, ఆమె తన కుటుంబ ఆరోగ్యం గురించి ఎక్కువ శ్రద్ధ వహిస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ తరాన్ని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడానికి ప్రోత్సహిస్తుంది మహిళలు అన్నారు. మహిళలు తమ కుటుంబానికి సమతుల్య పోషకాహారాన్ని అందించమని ప్రోత్సహించడం ఈ పోటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆరోగ్య కరమైన మిల్లెట్ వంటకాలు, పోషకాహార లడ్డూలతో ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి పోటీ ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## హైకోర్టు ప్లీడర్ ఎల్‌ఎల్ బి శ్రీనివాస్ కు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11... తెలంగాణ ప్రభుత్వం ద్వారా హైకోర్టు ప్లీడర్ గా ఇటీవల నియమితులైన లాలాపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.ఎల్ శ్రీనివాసులు (ఎల్‌ఎల్ బీ శ్రీనివాస్) ను మంగళవారం నగరంలో ని క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి సివి శ్రీనాథ్, ఇతర సభ్యులు ఘనంగా సత్కరించారు.

## గ్రూప్-1 ఫలితాల్లో రాయికల్ యువకుడి ప్రతిభ



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 11జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన సురతాని అరవింద్ రెడ్డి సోమ వారం విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో 421 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. సురతాని మల్లారెడ్డి-భాగ్యలక్ష్మీ కుమారుడు అరవింద్ రెడ్డి కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాలలో ఇంటర్, ఢిల్లీలో బీఏ, ఎంఏ ఎకానమిక్స్ పూర్తి చేశాడు. యూజీసీ నెట్లో అర్హత సాధించి గ్రూప్-1 మొదటి ప్రయత్నంలోనే 421 మార్కులు సాధించాడు. అరవింద్ రెడ్డి ని పలువురు అభినందించారు.

## గ్రూప్స్ ఫలితాలను నిలిపివేయాలి. కట్టెల లింగస్వామి.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 11

ఎస్సి లల్లో ఏబీసీడీ వర్గీకరణ పూర్తయిన తర్వాతనే గ్రూప్స్ ఫలితాలు వెల్లడించాలని, అప్పటివరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలని మాదిగ విద్యావంతుల వేదిక నాయకులు కట్టెల లింగస్వామి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ప్రసంగిస్తూ, ఏబీసీడీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలు నిలుపుదల చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ హామీని కాదని గ్రూప్1 ఫలితాలను విడుదల చేసి,మళ్ళీ మిగతా పోటీ పరీక్షల ఫలితాలను కూడా విడుదల చేయబోతున్నట్లు ప్రభుత్వం తేదీలను కూడా ప్రకటించడం అన్యాయమని అన్నారు.దీని ద్వారా మాదిగ అభ్యర్థులు పదుల సంఖ్యలో ఉద్యోగాలను నష్టపోతున్నారని అన్నారు.జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ న్యాయంగా జరిపి, ఏ ఒక్క ఉపకులానికి అన్యాయం జరగకుండా లోపాలను సరిచేసి వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన అన్నారు.అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఆయన అన్నారు.



## శ్రీ మద్దెలమ్మ దేవాలయానికి విరాళం అందించిన జాలే నరసింహారెడ్డి

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్ లో కొలువుతీరిన శ్రీమద్దలమ్మ దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారంగా చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్, పీసీసీ సభ్యులు జాలే నరసింహారెడ్డి ఒక లక్ష 116/- రూపాయలు విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు వారిపై ఉండాలని దేవాలయ అభివృద్ధికి ఆర్థికంగా సహాయం చేసిన వారికి ఆలయ కమిటీ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జానుయాదవ్,నక్కవెంకటేష్ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్, దేవరకొండ యాదవ సంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ కుమార్ యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్ , బచ్చుబోయిన యాదయ్య యాదవ్, నేతాల నరసింహ యాదవ్, వెంకటేష్ డిష్, కన్నెబోయిన మల్లయ్య యాదవ్, నక్క వెంకటేష్ ఎల్ఐసి సిరమోని రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతిని మోసం చేసిన ద్రోహి రేవంత్ రెడ్డి ... కొమ్ము శేఖర్ మాదిగ

### ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల నిరసన దీక్ష చేపట్టిన..

### ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ..






సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11:ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వాయిదా వేయాలి.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ముందు రిలే నిరాహార దీక్షను ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని,అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు, మాలల వత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ లేకుండా ఉద్యోగ భర్తీ చేయడం వల్ల డీఎస్సీ ఫలితాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది, నేడు గ్రూప్స్ మిగతా ఉద్యోగాలలో కూడా వర్గీకరణ లేని ఫలితాలతో అన్యాయం జరుగుతుందని,ఉద్యోగాలు భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగిన మాదిగ జాతికి అందే ఫలితం శూన్యం అవుతుందని,తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు మా నిరసనను ఆపేది లేదని హెచ్చరించారు.మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.శాంతియుతంగా చేపట్టిన దీక్షకు పోలీసులు టెంటు వేయనీయలేదు అయినా మా ఆవేదనని వ్యక్తం చేయడానికి మండుటెండను కూడా లెక్కచేయకుండా దీక్షను కొనసాగిస్తున్నాము అని అన్నారు.నిరసన దీక్షకు ప్రముఖ కవి వేముల ఎల్లయ్య హాజరయ్యి ఎంఎస్ఎఫ్ నాయకులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు.దీక్షలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, దీక్ష కు సంఘీభావంగా విద్యార్థి సంఘాల నాయకులు పీ డీ ఎస్ యు (జార్జిరెడ్డి) %ూ%.నాగేశ్వరావు, టీఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జీడి అనిల్, డీ బి ఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ జంగిలీ దర్శన్, డీ బి ఎస్ ఏ స్టేట్ స్పోక్ పర్సన్ కాసర్ల మదు,పీ డీ ఎస్ యు (జార్జి రెడ్డి )సుమంత్, ఎస్ ఎస్ ఎఫ్ వేదంతా మౌర్య మరియు జార్జి మాదిగ నాయకులు, ఎం ఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షలు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘు మాదిగ, రాష్ట్ర నాయకులు ఏదేళ్లి అజయ్ మాదిగ, దావు ఆదిత్య మాదిగ, అనిల్ మాదిగ, అజయ్ కుమార్,కంజర్ల ప్రేమ్ కుమార్ మాదిగ, నిఖిల్ మాదిగ, మహిపాల్ మాదిగ, అరుణ్ మాదిగ,చిన్న, అఖిల్ తదితరులు,విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు.

# మహిళలుజి అన్ని రంగాలలో రాణించాలి...జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత

### కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకలకీర్తి హర్ష కిరణ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11... అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్ మధురా నగర్ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంతో వైభోగంగా అట పాటలతో మహిళా దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర పార్టీ నాయకురాలు లక్ష్మీ పద్మజ హాజరై వివిధ ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు మరియూ జి హెచ్ ఎం సి పరిశుధ్య కార్మికులకు సన్మానిచటం జరిగింది . ఈ సందర్భంగా అనిత మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజమే లేదన్నారు. ఈ సృష్టికి మూల ఆది దేవత అయిన మహిళా మాతృ మూర్తులే తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనేదే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్దేశమని పరిపాలనాపరంగా సామాజికపరంగా ఉద్యోగపరంగా మగవారికి దీటుగా మహిళలు రాణిస్తున్నారని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అగ్రగామిగా ఉన్నారని వారు తెలిపారు. అనంతరం ఆటపాటలతో పోటీలో నిర్వహించడం అయినది. పోటీలో గెలిచిన వారికి సంఘ సేవకుడు సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ ,పద్మజ, అనూష బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, అధికార ప్రతినిధి లక్ష్మి పద్మజ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, అనూష, నాగ మల్లీశ్వరి, సరోజ మంజుల, కళావతి, భానుమతి, సత్యవతి, నాగరాణి, సుధా శ్యామల, శ్రీదేవి, ప్రేమలత, నాగలక్ష్మి, భాగ్యమ్మ, నిర్మల, విజయలక్ష్మి, పి. సత్యవతి సౌజన్య, లత, మౌనిక మేరీ, స్రవంతి, శ్రావణి, జోష్నా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు




# మామిడి సీజన్ లో బాట సింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి, నిఘా పెంచాలని రాచకొండ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ని వినతి పత్రం అందజేత

### సుధీర్ బాబును కలిసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

ఎల్బీనగర్,11 మార్చి:గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూగత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ గారిని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.అదే విధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ మరియు విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తో పాటు పాల్గొన్నారు.



# ట్రిబుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఏఐ రీజనల్ అధికారికి వినతి పత్రం అందజేసిన.. ట్రిబుల్ ఆర్ రైతులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 11వలిగొండ ,భువనగిరి-రాయగిరి, గజ్వేల్,సంగారెడ్డి మున్సిపాలిటీ,రూరల్ ఏరియాల ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసిత రైతులు హెచ్ఎండిఎ ప్లాట్ల యజమానులు ట్రిబుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఏఐ రీజనల్ ఆఫీసర్ హైదరాబాద్ ని కలిసి భూములు కోల్పోయిన రైతులు సచ్చి బతుకుతున్న శవాలతో సమానమని,02.03.2025 పత్రికలలో వచ్చిన వార్తా ప్రకారం నార్త్ సైడ్ ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ డిపిఆర్లో తప్పులు ఉన్నాయని రీ సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎ ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించినది,త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ నీ చౌటుప్పల్ , భువనగిరి,గజ్వేల్ ,తూప్రాన్, సంగారెడ్డి ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ నుండి 25-28 కి మీ తీసుకోవడం వలన ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాలు, హెచ్ఎండి లేఅవుట్లు 2-3 భాగాలుగా విడిపోతున్నాయి అని ఈ ప్రాంతాలలో ఎకరాకి 2-5 కోట్ల విలువగల భూములు,గజానికి 20వేల రూపాయలు గల ప్లాట్లు,ఇండ్లు ట్రిబుల్ ఆర్ లో పోతున్నాయనీ, త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ని 40 కిలోమీటర్లకు తీసుకుపోవడం వలన గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రభుత్వానికి నష్టపరిహారం, బాధితుల సంఖ్య కూడా తగ్గుతుందనీ,ఈ ప్రాంత రైతులు గతంలో వివిధ రకాల ప్రభుత్వ ప్రాజెక్టులు నేషనల్ హైవే లకు, విద్యుత్తు లైనులకు,నీటి కాలువల కోసం రెండు మూడు సార్ల తమ భూములను కోల్పోయారనీ, మళ్లీ ఇప్పుడు ఉన్న భూములని ట్రిబుల్ ఆర్లో కోల్పోతున్నారు. చౌటుప్పల్, చిట్యాల, వలిగొండ, భువనగిరి,గజ్వేల్ నుండీ సంగారెడ్డి వరకు ఇప్పటికే ఉన్న 100 ఫీట్ల రోడ్డు ( ఎన్ హెచ్ 161 ఏ ఏ ) వలన, టోల్ గేట్లు కట్టి కొత్తగా వేస్తున్న ఆర్ఆర్ ఆర్ రోడ్డుని వాడాల్సిన అవసరం ఉండకపోవచ్చనీ, దీనివలన ఆర్ఆర్ ఆర్ రోడ్డు కనీస ఆక్యుపెన్సి కూడా రాక ప్రభుత్వానికి నిర్మాణవ్యయం వృధా అవుతుందనీ,కావున ఉన్న రోడ్డుని డెవలప్ చేసుకుంటే సరిపోతుందనీ,15 సంవత్సరాల క్రితం వేసిన( ఓ ఆర్ ఆర్ ) ఔటర్ రింగ్ రోడ్డు ప్రస్తుతం 25% ఆక్యుపెన్సి కూడా లేని పరిస్థితి అని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉన్న రోడ్డును ( ఎన్ హెచ్ 161 ఏ ఏ) డెవలప్ చేసుకుంటే సరిపోతుందనీ,గత రెండు సంవత్సరాల నుంచి నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అలైన్మెంట్నీ మార్చాలని రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ,ఉద్యమాలు,వినతి పత్రాలు ఇస్తున్నప్పటికిని అలైన్మెంట్ మార్చకుండా ఎలాంటి నిరసనలు లేనీ సౌత్ సైడు అలైన్మెంట్ ని రాజకీయ నాయకుల అవసరాల కోసం, కార్పొరేట్ కంపెనీల కోసం 28 కిలోమీటర్ల నుంచి 40-50 కిలోమీటర్లకు మార్చిందనీ నార్త్ సైడ్ కూడా 28 నుంచి 40 కిలోమీటర్ల కి మార్చాలనీ,ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఉత్తరభాగాన సుమారుగా 113 గ్రామాలలో 1904 హెక్టార్ల భూమి అనగా 4705 ఎకరాల భూమి (ప్రస్తుతం రింగ్ రోడ్ల దగ్గర భూములు పెంచుతూ ,ది6000 ఎకరాలు తీసుకుంటున్నారు) సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు ముఖ్యంగా చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్,తూప్రాన్, సంగారెడ్డి మున్సిపాలిటీలను 2-3 భాగాలుగా విడదీస్తూ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వెళ్తుందనీ,భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న



భూనిర్వాసితులలో 80% రైతులు నుండి అంగీకార పత్రం తీసుకోవాలి. భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో గార్లు మాట్లాడి వాళ్ళకేం కావాలో అడిగి తెలుసుకుని 80 శాతం మంది రైతులను ఒప్పించి భూమి తీసుకోవాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వము కనీసం 20% రైతుల అంగీకారంతో భూ సేకరణ చేయకుండానే టెండర్లకు నోటీసులు ఇచ్చి 2013 భూ సేకరణ చట్టాన్నికి తూట్లు పొడుస్తూ రైతులనుండి అన్యాయంగా భూములను గుంజుకోవాలని చూస్తున్నారు. చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్ కి రెండింతలు మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్ల పరిహారం ఇచ్చి తీసుకుపోవాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ని మార్కెట్ వాల్యూ అని చెప్పి భూ సేకరణ చట్టం 2013 కి తూట్లు పొడుస్తున్నదనీ,మూడు పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములు, మునిసిపాలిటీలలో మరియు హెచ్ఎండీఏ పరిధిలోని ప్లాట్లను ఎన్ హెచ్ హైవేల కోసం తీసుకోవడం చట్ట విరుద్ధమని, ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చితే మున్సిపాలిటీలు విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి మరియు నష్టపరిహారం కూడా తగ్గుతుందనీ అన్నారు.పై విషయాలను పరిగణలోకి తీసుకొని చౌటుప్పల, బోనగిరి-రాయగిరి, గజ్వేల్, సంగారెడ్డి మున్సిపాలిటీ ప్రాంతాలను, హెచ్ఎండి ప్రాంతాలను విడదీస్తున్న తప్పులతో కూడిన నార్త్ సైడ్ ఆర్ఆర్ ఆర్ అలైన్మెంట్ ని ఓ ఆర్ ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు మారుస్తూ శాస్త్రీయంగా కొత్త డి పి ఆర్ ని తయారు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి పంపించాలని మనవి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా నాయకులు, భూ నిర్వాసితుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, భూ నిర్వాసిత రైతులు మరుపాక లింగం గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జంగయ్య యాదవ్ శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, మైసయ్య యాదవ్ గుండెబోయిన గాలయ్య, యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్,బల్కే మధు, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నాగవెల్లి దశరథ గౌడ్, జనార్దన్ రెడ్డి,మెట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, మాడుగుల యాదగిరి,వల్లూరి భోగయ్య, మంద శేఖర్ రెడ్డి, గంగదేవి నరసింహ, సాధన బోయిన స్వామి యాదవ్,గజ్వేల్ రైతులు జోసెఫ్, తూర్పునూరి మల్లేష్, గౌరారం రాజు, ఉప్పు సత్యనారాయణ పాల్గొన్నారు..